17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 15 జులై 2024 | పేజీలు 8

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వీడ్కోలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు ఘన వీడ్కోలు లభించింది. రెండురోజులు తిరుమల తిరుపతి పర్యటన ముగించుకొని ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, టీటీడీ జేఈఓ గౌతమి, జెసి ధ్యానచంద్ర, కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సాదర వీడ్కోలు పలికారు. కలెక్టర్ సిఎస్ దంపతులకు శ్రీవారి ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు.



# ప్రశాంతంగా యూపీఎస్సీ పరీక్షలు

**ఉదయం పేపర్‌కు 55.71, మధ్యాహ్నం పేపర్‌కు 55.80 శాతం మంది హాజరు**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రశాంతంగా యూపీఎస్సీ కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్–2024 పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం తిరుపతిలో నిర్వహించిన 3 పరీక్షా కేంద్రాలలో రెండు సెక్షన్లలో పరీక్ష నిర్వ హణ జరిగాయని, ఉదయం 9:30 గంటల నుంచి 11:30, మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4:30వరకు జరిగాయన్నారు. యూపీఎస్సీకంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ పరీక్షలకు 1199 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం పేపర్–1 పరీక్షకు 668 మంది 55.71 శాతంగా, మధ్యాహ్నం పేపర్–2 పరీక్షకు 669 మంది 55.80శాతం మంది పరీక్షకు హాజ రయ్యారని తెలిపారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి బందోబస్తు నడుమ సంబం ధిత పరీక్ష కేంద్రాలకు తరలించడం జరిగిందని, అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలో అన్ని రకాల సౌక ర్యాలు కల్పించామన్నారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. కేంద్ర యుపిఎస్సి నిబంధనల మేరకు అన్ని విధాల పకడ్బందీ చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహిం చామని, అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహించి నట్లు తెలిపారు.



# వామ్మో... ఆటోలు...!

**గూడూరులో ఆటో డ్రైవర్ల అరాచకాలు**

**మామూళ్ల మత్తులో పోలీసులు**



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:**

గూడూరు మండలంలోని విందూరు పంచాయతీ రైస్ మిల్ సెంటర్లో గంజాయి సిల్విషన్, బ్లేడ్‌బ్యాచ్‌లు రెచ్చిపోతున్నారు. కొత్త వ్యక్తులు కనబడితే మీది ఏ ఊరు ఎక్కడి నుంచి వచ్చావు, ఎక్కడికి వెళ్లాలి, మేము చెప్పిందే రేటు అని అక్కడ దందాలు సాగిస్తూ మేము చెప్పిందే వేదం అని తమ దర్పాన్ని పాటిస్తున్నారు. ఆటో పల్లె నుంచి పట్నం వరకూ సామాన్యుడి చెంత ప్రయాణ సాధనంగా పేరొందింది. వీటి ప్రభావానికి కొన్ని రూట్లలో ఆర్టీసీ బస్సులు కూడా ఖాళీగా వెళ్తున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థలో అంత కీలకమైన స్థానాన్ని సంపాదించుకున్నాయి. అయితే ఆటో ప్రయాణం కొంత మంది డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల అపాయంలో పడుతోంది. నిబంధనలు పట్టించుకోకుండా. కనీస భద్రత పాటించకుండా ఆటోలు నడుపుతున్నారు. వారి తీరు వల్ల ఆటో ప్రయాణమంటే చాలామంది భయపడుతున్నారు. ఆటో డ్రైవర్లలో కొంత మందికి డ్రైవింగ్ లైసెన్సులు ఉండడం లేదు. చిన్న వయసు వారు కూడా డ్రైవర్లుగా మారిపోతున్నారు. మరి కొంత మందికి డ్రైవింగ్‌పై కనీస పరిజ్ఞానం ఉండడం లేదు. ఒక్కో ఆటోలో 10 నుంచి 15మంది వరకూ ప్రయాణికులను

మిగతా 2లో

# సంపదసృష్టి... అసాధ్యమే...!

**గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త దిబ్బలు**

**రూ.లక్షల ప్రజాధనం వృథా**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆలోచన ఘనమైనదే ఆచరణ అస్తవ్యస్తంగా ఉంది. పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తున్న ప్రస్తుత తరుణంలో చెత్త నుంచి సంపద సృష్టించాలన్న చర్య ఒక అడుగు ముందుకు ఆరుడుగులు వెనక్కు పడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కొరవడిన పర్యవేక్షణతో పనులు ముందుకు సాగడం లేదు. కొన్ని చోట్ల డంపింగ్ యార్డుల నిర్మాణాలు పూర్తయినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయి. చాల చోట్ల అసంపూర్తిగా మిగిలి అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారాయి. ఈ నేపథ్యంలో వాటి వినియోగంలోకి తీసుకు రావాల్సి ఉంది. వేస్ట్ మెనేజెంట్ ప్లాంట్లు వినియోగంలోకి రాకపోవడంతో ప్రభుత్వ ఆశయం నీరుగారడుతో పాటు లక్ష లాది రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. ఒక్కొక్క యార్డుకు రూ.4లక్షల వ్యయం చెత్త నుంచి సంపద సృష్టించి పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశ్యంతో ఊరికి దూరంగా డంపిగ్ యార్డులు నిర్మించింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఖర్చు చేసి ప్రతి పంచాయతీకి ఒక డంపింగ్‌యార్డు వంతున నిర్మించింది. పంచాయతీల్లో చెత్త సేకరణకు గ్రీన్ అంబాసిడర్లను నియమించింది. ఈ ఆటోలను పంపిణీ చేసింది. గ్రీన్ అంబాసిడర్లు గ్రామాల్లో చెత్తను సేకరించి, ఈ ఆటోల ద్వారా యార్డుకు తరలించి, తడి, పొడి చెత్తలను వేరు చేసి తొట్టెలో నింపి, వర్మీ కంపోస్టు తయారు

మిగతా 2లో

# డీజీపీని కలసిన చంద్రగిరి ఎమ్మెల్యే



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**
తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పక్కన పోలీసుల అతిథి గృహానికి మొదటిసారిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమలరావును చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని మర్యాదపూర్వకంగా కార్యకర్తలతో పాటు కలిశారు. పూల బొకేను అందించి దుశ్శాలువాతో సన్మానించారు.

# అరణియార్‌కు కృష్ణా జలాలను తరలించండి

**కేవీబీ.పురం కాళంగి రిజర్వాయర్‌ను ఆధునీకరించాలి**

**సత్యవేడులో టీటీడీ కళ్యాణ మండపం పనులు ప్రారంభించాలి**

**మంత్రులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి**



వివరాలు 2లో

## వాహనాలు బహిరంగ వేలం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం కేసులలో పట్టుబడి సీజ్ చేయబడిన వాహనములను ఈ నెల 16వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు పలమనేరు అర్బన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించ నున్నట్లు పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. టాటా సఫారి, హుండై ఎస్సెంట్, మారుతి సుజుకి కార్లు, హీరో హెూండా, హీరో ప్యాషన్ ప్రో, యమహా స్కూటీ, హీరో హెూండా స్ప్లెండర్ , టీవీఎస్ సూపర్ ఎక్సెల్ మోటారు సైకిళ్ళు పలమనేరు అర్బన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామని ఆసక్తి కలవారు తగు ప్రవేశ రుసుం చెల్లించి బహిరంగ వేలం పాటకు హాజరు కావచ్చునని ఆయన తెలియజేశారు.

## బలిజలు రాజకీయంగా ఎదగాలి: ఎమ్మెల్యే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాయలసీమ వ్యాప్తంగా ఉన్న బలిజలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ఎన్నికలలో అసెంబ్లీకి ఎన్నికైన బలిజ ప్రజా ప్రతినిధులను ఆదివారం నంద్యాల ఆర్కే ఫంక్షన్ హాల్లో బలిజ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ చెన్నం శెట్టి రామచంద్రయ్య, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని



ప్రసంగించారు. రాయలసీమ జిల్లాల్లో బలిజలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే రాజకీయ ప్రాధాన్యతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



వెల్లడించారు. రాజకీయాల్లో రాణించాలంటే బలిజలు ధైర్యంగా ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి అధినేత జాతీయ చంద్ర బాబునాయుడును నంద్యాలలో అక్రమంగా అరెస్ట్ చేసి రాజ మండ్రిలో జైలు పెట్టినప్పుడు బేషరతుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తామని ప్రకటించి చంద్రబాబుకి మద్దతుగా నిలిచారని చెప్పారు. దీనితో రాష్ట్ర రాజకీయాలు ఒక మలుపు తిరిగాయని తెలిపారు. రాష్ట్రంలో 27శాతం ఓటర్లుగా ఉన్న కాపు, బలిజ సామాజిక వర్గం ఈసారి పూర్తి స్థాయిలో కూటమికి మద్దతు పలకడం తో కూటమి ఘన విజయంలో కీలకపాత్ర వహించారని చెప్పడంలో అతిశయోక్తి కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో హామిని అమలు చేసి ముందుకి పోతోందని చెప్పారు.

## గాలి భాను ప్రకాష్ గెలుపు ఒక చారిత్రాత్మకం

### గంగమ్మకు మొక్కులు తీర్చుకున్న కట్టకింద రామకృష్ణాపురం గ్రామస్తులు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగిరిలో భారీ మెజార్టీతో గాలి భాను ప్రకాష్ గెలుపొందడంతో పుత్తూరు మున్సిపాలిటీ మొదటి వార్డు కట్టకంద రామకృష్ణాపురం గ్రామంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవత గంగమ్మకు పొంగళ్ళు పెట్టి, అంబలి పోసి, రెండు మేకపోతును బలిదానం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నదానం చేశారు. జిల్లా బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి మాట్లాడుతూ నగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థిగా గాలి భాను ప్రకాష్ ప్రకటించిన తర్వాత ఎన్నికల ప్రచారం నిమిత్తం పుత్తూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారాన్ని మొట్టమొదటిగా ఈశాన్య ప్రాంతమైన కటకంద రామకృష్ణాపురంలోని ప్రారంభించడం జరిగింది సదరు ఎన్నికల ప్రచారంలో గాలి భాను ప్రకాష్ భారీ మెజార్టీతో గెలుపొందాలని గ్రామ దేవత గంగమ్మను మొక్కుకున్నాము అనంతరం ఎన్నికల ఫలితాలు రావడం నగరిలో శ్రీ గాలి బాను ప్రకాష్ గారు 45 వేల భారీ మెజారిటీతో గెలుపొందడం అదేవిధంగా మా వార్డులో కూడా 456 ఓట్లు మెజార్టీ రావడంతో ఈరోజు అంగరంగ వైభవంగా గ్రామదేవత గంగమ్మకు మ్రొక్కులు తీర్చుకున్నాం. టిఎన్‌టియుసి కార్యదర్శి పండారం మణి, పుత్తూరు పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్ వార్డు,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చొక్కాలింగారెడ్డి, అర్జున్ రెడ్డి, మహేష్, నారాయణ, సుబ్రహ్మణ్య రెడ్డి, గోవిందస్వామి రెడ్డి, ఉమాపతి, మణి రెడ్డి అర్జున్ రెడ్డి, లోకేష్, దేవేంద్రన్, మహేష్, చిరంజీవి మురుగేష్ రెడ్డి, గణేష్, బొబ్బిలి, మునిరత్నం, నాగరాజు, ప్రకాష్ రాజు, చిరంజీవి, బలరాం రెడ్డి, రత్నం రెడ్డి, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వామ్మో ఆటోలు..!

(మొదటిపేజీ తరువాయి)

తీసుకువెళ్తుంటారు. మితిమీరిన వేగంతో వెళ్తూ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పట్టించుకోని వారున్నారు. అటువంటి వారికి అపరాధ రుసుం విధిస్తున్నా తగ్గడం లేదు. చివరికి ప్రయాణికు లను ప్రమాదంలో పడేస్తున్నారు. ఇలా నిత్యం ఏదో ఒకచోట ఆటోలు బోల్తా పడుతున్నాయి. కొన్నిచోట్ల కేసులు నమోదవుతుండగా మరెన్నో ఘటనలు ప్రమాద స్థలంలోనే రాజీ చేసుకుంటున్నారు. నిబంధనలు... భద్రతా నిబంధనల ప్రకారం ఆటోను తన నివాసగృహం నుంచి 60 కిలోమీటర్ల లోపలే నడపాలి. ఆపై ఆటోలో ముగ్గురుకు మించి తీసుకువెళ్లకూడదు. మద్యం సేవించి ఆటోను నడపకూడదు. జాతీయ రహదారిపై ఆటోను తిప్పకూడదు. పరిమితికి మించిన వేగంగా నడపకూడదు. వీటిని పరిశీలించే తీరిక రవాణాశాఖ అధికారులకు లేదు. పోలీసుల దృష్టిలో పడితే కొంత జరిమానా వేసి విడచిపెడుతున్నారు. మళ్లీ మామూలే ప్రమాదాలకు కారణాలు ఆటో డ్రైవర్లకు శిక్షణ ఇచ్చే వ్యవస్థ లేకపోవడం ప్రధాన లోపంగా చెప్పవచ్చు. ఆటో ఎలా నడపాలి, ఎలా నియంత్రించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై కనీస అవగాహన ఉండడం లేదు. ఆటోకు వెనుక, ఇరువైపులా ప్రయాణికులు వేలాడుతూ ప్రయాణిస్తున్నారు. ఒకవైపు బరువు పెరగడం, మరోవైపు తగ్గడం వంటి కారణాలతో కూడా ఆటోలు బోల్తా పడుతున్నాయి. అలాగే గోతిలో దిగినా, స్పీడ్ బ్రేకర్ వద్ద, మలుపుల వద్ద కూడా ప్రమాదాలకు గురవుతున్నాయి. కొందరు డ్రైవర్లు ఆటో వెనుక



బల్లవేసి, డోర్ తెరిచి దానిపై ప్రయాణికులను కూర్చోబెడుతున్నారు. వేగంగా గమ్యస్థానం చేర్చాలని ప్రయాణికులు తొందర పెట్టడం, స్టేండ్‌లో త్వరగా సీరియల్ వచ్చేందుకు డ్రైవర్ తొందర పడడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది. వేగంగా వెళ్లాలన్న ఆలోచనతో రహదారిని సరిగా పరిశీలించకపోవడం, మలుపులను, వెనుక నుంచి వచ్చే వాహనాలను గుర్తించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

**తరచూ కౌన్సిలింగ్ ఇవ్వాలి...** ఆటో డ్రైవర్లకు తరచూ కౌన్సిలింగ్ ఇవ్వాలి. నిబంధనల మేరకు ఆటోలు నడపాలని, అన్ని పత్రాలూ కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని హెచ్చరించాలి. ఆటోల్లో స్పీకర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలి. నైపుణ్యం లేని డ్రైవర్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజలు కూడా ఆలోచించాలి. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

## సంపద సృష్టి.. అసాధ్యమే..

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సూచించింది. ఆ ఎరువును స్థానికంగా ఉండే రైతులకు తక్కువ ధరకే విక్రయించి, పంచాయతీకి నిధులు సమకూర్చాలని నిర్ణయించింది. కాగా మండలంలోని పలు పంచాయతీల్లో డంపింగ్ యార్డు నిర్వహణ ఊసే లేకుండా పోయింది. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అన్ని పంచాయతీలకు వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ లో ఏర్పాటు చేశారు.

**కొరవడిన పర్యవేక్షణ...** వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లు నిరుపయోగంగా మారడంతో దీనిపై అధికారుల నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరించడంతో పర్యవేక్షణ కొరవడింది. ఫలితంగా డంపింగ్ యార్డులలో చెత్త నుంచి సంపద పనులు సాగడం లేదు. దీంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది.

**నాసిరకంగా పనులు...** గ్రామాల్లో నాయకుల లబ్ది పొందేందుకు డంపింగ్ యార్డులు నిర్మించారు. తూరూ మంత్రంగా నిర్మించి , సగానికి సగం నిధులు బొక్కేశారు. ఆయా గ్రామాల్లో అధికార నాయకులే కాంట్రాక్టర్లుగా మారి నాసిరకంగా యార్డులు నిర్మించి , బిల్లులు చేసుకున్నారు. అధికారులు కూడా నాయకులకు భయపడి బిల్లులు పెట్టారు

**నిరుపయోగంగా ప్లాంట్లు...** చంద్రగిరి మండలంలో 33 గ్రామ పంచాయతీల గ్రామం 28 పంచాయతీలకు వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ లో నిర్మించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి ఏడాది పూర్తి అయ్యింది. ఇంతవరకూ చెత్త తీసుకెళ్లిన దాఖలాలు లేవు. ఇలాంటి మాత్రం నిరుపయోగంగా మారాయి. గ్రామానికి దూరంగా ఉండడంతో వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లు అసాంఘిక కార్యాలకు నిలయంగా మారాయి.

**వినియోగంలోకి తెస్తాం...** మండలంలో ప్రస్తుతం 28 పంచాయతీల్లో డంపింగ్ యార్డులు ఉన్నాయి . యార్డులు పూర్తి అయిన గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేందుకు ప్రత్యేకంగా కూలీలను ఏర్పాటు చేస్తున్నాం. పంచాయతీలకు చెత్తను తీసుకెళ్ల డానికి ఈ ఆటోలు ఇచ్చాం. చెత్తనుంచి సంపద కచ్చితంగా తయారు చేస్తామని అధికారులు వెల్లడిస్తున్నారు.



## అరణియార్‌కు కృష్ణా జలాలను తరలించండి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** గాలేరు – నగరి ద్వారా కృష్ణా జలాలను పిచ్చాటూరు అరణియార్ రిజర్వాయర్ కు తరలింపు పనులు చేపట్టాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు.ఆదివారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, టిడిపి సీనియర్ నేత గంగా ప్రసాద్‌ను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలిశారు. గండికోట రిజర్వాయర్ వద్ద కు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు ఆదివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరై సత్యవేడు నియోజకవర్గం లోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.అందులో ప్రధానంగా పుత్తూరు మండలం వేపకుంట చెరువు నుండి గాలేరు – నగరి కృష్ణా జలాలను అరణియార్‌కు తరలించడానికి లింక్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆరణీయార్ నీటిని కీలపూడి పంచాయితీలోని మెట్ట భూములకు పంపింగ్ చేయాలని,ఆరణీయార్ నిర్వాసితులను అన్నీ విధాలుగా ఆదుకోవాలని కోరారు. కేవీబీ పురం మండలం ఓల్లూరు చెరువు, కాలంగి రిజర్వాయర్ ఆధునికీకరణ పనులు చేపట్టాలని మంత్రి నిర్మల రామానాయుడుకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సత్యవేడలో మంజూరైన టిటిడి కళ్యాణ మండపం పనులను ప్రారంభించాలని దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డిని ఎమ్మెల్యే కోరారు. ఈ మేరకు మంత్రులకు ఎమ్మెల్యే వినతిపత్రం అందించారు.మంత్రులు తన వినతులకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు. అంతకు ముందు మంత్రులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి, సూళ్లూరుపేట, వెంకటగిరి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, విజయశ్రీ, కే.రామకృష్ణ, అధికారులు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని మేకలచిన్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2012-13 సంవత్సరానికి చెందిన పదవతరగతి విద్యార్థులు ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 30మంది విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కలిసి చెట్లు నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు కలసి కొన్ని రకాల క్రీడాకారులు కార్యకక్రమంలో పాల్గొనడం జరిగింది.తరువాత ఎంతో రుచికరమైన భోజనంతో ఈ కార్యకక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు తుంగ నాగరాజు గ్రామ పెద్దలు నారాయణ రాజు, ఉపాధ్యాయులు రవీంద్ర, రాజేంద్ర, ఖాదరవల్లి పాల్గొన్నారు.



## గంగమ్మను దర్శించుకున్న మాజీ తానా అధ్యక్షులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను అమెరికా తెలుగు అసోషియేషన్ అధ్యక్షులు (తానా) మాజీ అధ్యక్షు లు వేమన సతీష్, అతని మిత్రబృదం వారు బోయకొండ గంగమ్మను దర్శించుకున్నారు. తానా మాజీ అధ్యక్షుల వారిని ఈఓ ఏకాంబరం, ఆలయ సిబ్బంది దగ్గరుండి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

## నేడు కార్పొరేషన్‌లో ప్రజా పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మీకోసం- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 నుంచి 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై ప్రతి సోమవారం మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తామని తెలియజేశారు.



## మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తాం

### సహాయ కార్మిక అధికారి రంగనాథ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బుచ్చినాయుడుకండ్రిగ మండలం పార్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తరపు నుంచి సాయం, న్యాయం అందేలా చూస్తామని శ్రీకాళహస్తి సహాయ కార్మిక అధికారి రంగనాథ్ హామీ ఇచ్చారు. మృతి చెందిన కార్మికులు పనిచేస్తున్న శ్రీనిధి రాజా ప్యాకింగ్ పరిశ్రమను ఆదివారం సహాయ కార్మిక అధికారి రంగనాథ్ పరిశీలించారు. మృతుల వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, గుర్తింపు కార్డులు తదితర అంశాలను సంబంధిత కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు.

## నారా చినబ్బ నాయుడు కర్మక్రియలకు ఎమ్మెల్యే హాజరు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం, నారావారిపల్లి గ్రామనికి చెందిన నారా చినబ్బ నాయుడు, అలియాస్ నారా ప్రభాకర్ నాయుడు కర్మక్రియలకు హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నారా చిన్నబ్బ నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన అకాల మరణం పార్టీకి చేరన లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం, జరుగు పంచాయతీలో నిర్వహించిన జె ఆర్ సి క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్ విజేత ఎన్ ఆర్‌సి టీమ్ కెప్టెన్ సుజికి యాభై వేలు రూపాయాలు గెలుచుకున్నారు. ఈ బహుమతిని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎస్.మునిరత్నం అందజేశారు. రూ.30 వేలు రెండవ బహుమతి కెప్టెన్ అజిత్ టీమ్, ఇరవై వేలు మూడవ బహుమతి జే ఎస్ ఆర్ కెప్టెన్ జయశంకర్ రెడ్డి టీమ్ పది వేలు, నాల్గవ బహుమతి రజిని టీమ్‌కి బహుమతులును ఆయన ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, గోపినాథ్, సతేంద్రశేఖర్, తెలుగు యువత నాయకులు చెక్కునత్తం మణి, జెఎంసి మురళి బీసీ సెల్, మహేంద్ర, వాసు, నిర్వాహకులు, రాహుల్ చంద్, కమల్, స్థానిక తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్‌లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా పీర్ల పండగ

### పీర్ల పండగకు సారెను సమర్పించిన టీడీపీ నాయకులు మనోహర్ చౌదరి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మహమ్మదీయులకు అత్యంత పవిత్రమైన మొహరం సందర్భంగా ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పీర్ల పండగ తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం పంచాయతీ ముస్లిం పేటలో ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా ఆదివారం సి మల్లవరం టిడిపి ఇన్చార్జ్ మనోహర్ చౌదరి తన కుటుంబ సభ్యులతో కలిసి పీర్ల పండగ సందర్భంగా సారె సమర్పించారు ఇంతకుముందు మనోహర్ చౌదరి కాలూరుకి చేరుకోగా ముస్లిం సోదరులు మనోహర్ చౌదరికి తలపాగా చుట్టి కండువా కప్పి స్వాగతం పలికారు కాలూరు నుంచి మేళ తాళాలు తో ఊరేగింపుగా బయలుదేరి ముస్లిం పేటలోని పీర్ల చావిడి వరకు చేరుకున్నారు వారికి ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికారు అత్యంత పవిత్రమైన పీర్ల కు సారే సమర్పించి



మ్రొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన పీర్ల పండగ ప్రతి సంవత్సరం ముస్లిం పేటలో ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోష్కరం అన్నారు తాము ప్రతి సంవత్సరం కూడా కుల మతాలకతీతంగా పీర్ల కు సారి సమర్పించి ఎంతో సంతోషంగా ముస్లిం లతో కలిసి పందు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవిచంద్ర నాయుడు, బాబి గిరిధర్ రెడ్డి శంకర్ రెడ్డి అశోక్ కుమార్ వెంకటాద్రి నాయుడు , షావలి, ఇబ్రహీం బాబూలాల్ పాల్గొన్నారు

## పెరటి మిద్దె తోటలను ప్రోత్సహించాలి

### ఆచార్య కెటి రామకృష్ణారెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

సంపూర్ణ ఆరోగ్య రక్షణకు పెరటి మిద్దె తోటలను ప్రోత్సహించి, తద్వారా పండే కూరగాయలను ఆహారంగా తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ప్రతి ఒక్కరు జీవించాలని ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కేటి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పద్మావతిపురంలో ఆదివారం పెరటి మిద్దె తోటల పెంపకం దారులు 'ఒన్ ఎర్త్-ఒన్ లైఫ్' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రారంభించి ప్రసంగించారు. ప్రస్తుతం అందరూ ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రతి ఇంట్లో కూరగాయలు ఆకుకూరలు పండ్ల తోటలో పెంచుకోవాలని సూచించారు. ఇందుకోసం ఈ సంస్థ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పెరటి మిద్దె తోటల పెంపకం దారులకు ఉచితంగా 30 రకాల నాటు ఆకుకూరలు, కాయగూరల, పండ్ల విత్తనాలతో పాటు బంతి, చామంతి, మందారం, బచ్చలి, తమలపాకు తదితర మొక్కలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, భానుప్రియ, శృతి, పలువురు మిద్దె తోటల పెంపకం దారులు పాల్గొన్నారు.



## కాణిపాకం వరసిద్ధునికి రూ.2.85 లక్షల విరాళం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి నిత్య అన్నదాన పథకానికి నెల్లూరుకి చెందిన పవన్ శ్రీనివాస్ అనేదాత 50,011 రూపాయలును గోసంరక్షణ ట్రస్టుకి 50,011 మొత్తం 1,00,022 రూపాయలు చెక్కు రూపంలో ఎఈఓ హరిమాధవరెడ్డి చేతుల మీదకు ఆదివారం అందజేశారు. అలాగే తిరుపతికి చెందిన సుబ్రమణ్యంరెడ్డి అనేదాత గోసంరక్షణ ట్రస్టుకి 1,85,000 రూపాయలు చెక్కు రూపంలో ఎఈఓ చేతుల మీదకు అందజేశారు. ఈ విరాళ దాతలకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## శివయ్య సేవలో పత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం



ధ్వజస్తంభానికి మొక్కుతున్న పత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ

ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మూర్తి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద పత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యప్రభ కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆచరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం, టెంపుల్ సూపర్డెంట్ అండ్ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# వేద విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తిలో నిర్వహించిన దక్షిణ భారతదేశ వేద విజ్ఞాన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వేద విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం నిర్వహించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కష్టపడితేనే ఉన్నత శిఖరాలు అందుకోగలమని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. వేద ధ్వని ప్రకృతిని పరవశింప చేసి సకల శుభాలు కలిగిస్తాయని వేద పండితులు అన్నారు. శ్రీకాళహస్తిలో గత నాలుగు రోజులుగా శ్రీ జనార్ధనానంద సరస్వతి వేద విద్యాన మహాసభ లు నిర్వహించారు. దక్షిణ భారత దేశ వేద విజ్ఞాన పరీక్షల్లను ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహాసభలకు దక్షిణ భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేద విద్యార్థులకు, పలు రాష్ట్రాలు నుంచి వచ్చిన వేద పండితులు, గణాపాటీలు, శాస్త్ర కోవిదులు వేద విద్యార్థులకు 4 వేదాలపై పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో వేద పఠనం నిర్వహించారు. వేద విద్యార్థులకు పెట్టిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆదివారం సర్టిఫికెట్ల ప్రధానం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. విద్యార్థులు కష్టపడి విజ్ఞానం సంపాదించుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కోరారు. దక్షిణ భారతదేశ స్థాయి వేద విజ్ఞాన సదస్సు శ్రీకాళహస్తిలో నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి సదస్సులకు శ్రీకాళహస్తి దేవస్థానం మరింత నిర్మాణాత్మక సహకారం అందిస్తుందని శ్రీకాళహస్తి ఆలయ ఈవో ఎస్ ఎన్ వి మూర్తి అన్నారు. వేద పండితులు మారుతి శర్మ, టిటిడి దేవస్థానం వేద విజ్ఞాన సూపర్వైజర్ శివశర్మ మాట్లాడుతూ పుణ్యభూమి శ్రీకాళహస్తిలో వేద విజ్ఞాన సదస్సు నిర్వహించడం, వేద విజ్ఞానాన్ని అభివృద్ధికి మరింత దోహదపడుతుందన్నారు. ఎక్కడ వేదం ప్రతిధ్వనిస్తుందో అక్కడ ప్రకృతి పులకించి సకల సౌభాగ్యాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, వేద పండితులు వెంకట సుబ్రహ్మణ్యం, సాయినాథ్ శర్మ, చల్లా విశ్వనాథ శాస్త్రి, వేణుగోపాల్, బ్రహ్మానంద శర్మ, శ్రీనివాస్ శర్మ, ఆలయ ఏసీ మల్లికార్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తిలో వేద పాఠశాల ఏర్పాటు - ఎమ్మెల్యే బొజ్జల**

పట్టణంలోని గంగా సదన్‌లో శ్రీ జనార్దనంద సరస్వతి వేద విద్యాన్మహ ప్రశంసా పత్రాలను వేద విద్యార్థులకు అందించిన సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ ముఖ్య అతిధిగా హాజరైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో వేద పాఠశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి పండితులు ధన్యవాదాలు తెలిపారు.





## రామచంద్రపురంలో భారీ వర్షం

**- ఉక్క పోత నుంచి ప్రజలకు ఉపశమనం**

**- వర్షం నీటితో జలమయమైన రోడ్లు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు ప్రాంతాలలో ఆదివారం మధ్యాహ్నం ఓ మోస్తరు ఓ మోస్తారు వర్షం కురుస్తుంది, రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రత అధికమై ప్రజలు ఉక్కపొత్తుతో తట్టుకోలేక పోకిరి బిక్కిరి అవుతున్న క్రమంలో ఒక్కసారిగా మేఘాలు కమ్ముకున్నాయి. అనుప్పల్లి లో గంటపాటు వర్షం పడింది. భారీ వర్షం కురవడం తో రోడ్లన్నీ వర్షపు నీలతో జలమయ మైనాయి, ప్రజలు ఒక్కపొతతో ఉపసమానం పొందారే కానీ కొంతమంది రైతులు మాత్రం పడిన వర్షానికి చేతికొచ్చిన పంటను పంట రైతుకు అందలేదని బాధితులు వాపోతున్నారు, కొన్ని గ్రామాలలో వర్షంతో పాటు గాలులు వేయడంతో, వరి పంట, కూరగాయలు, వేరుశనగ వివిధ పుష్పాలు నేల రాలడంతో అధిక సంఖ్యలో రైతులకు నష్టం వాటిల్లిందని స్థానికులు చెబుతున్నారు. మండల వ్యాప్తంగా నష్ట పోయిన రైతులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని రైతులు కోరారు. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గాలివానకు కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా చేశారు.



## రోడ్డుపై గుంతలు.. స్థానికులకు ఇబ్బందులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని గుర్రపు తోట పాలచ్చురు రోడ్డు వర్షపునీరుకు అస్తవ్యస్తంగా తయారయింది. దీంతో గుర్రపు తోట పాలచ్చురు మధ్యలో ఉన్న కప్పగుంట కండ్రిగ దిరసమాల గ్రామ ప్రజలు గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ రోడ్డుని ఎవరు పట్టించుకున్న దాఖలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇలా ఉన్న నేపథ్యంలో ప్రైవేటు టెలికాం సర్వీసెస్ వాళ్ళు రోడ్డుపై గుంతలు తీసి వాటిని వదిలేస్తున్నారు. రాత్రి సమయంలో రోడ్డుపై ఉన్న గుంతల్లో పడి ప్రమాదాలకు గురి అవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రోడ్డు అద్వానంపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న ఎవరూ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు రోడ్డును పరిశీలించి తగు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## తరలిపోతున్న వృక్షసంపద

**- వాల్టా ఆక్ట్ వర్తించదా? - శని, ఆదివారాలే కోతలు**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న వృక్షసంపదకు వాల్టా



ఆక్ట్ వర్తించదా? ఎక్కడైనా వృక్షాలను కోయాలంటే రెవెన్యూ శాఖ నుండి వాల్టా యాక్ట్ ప్రకారం అనుమతులు తీసుకోవాలి. చౌడేపల్లి మండల పరిధి రెండవ శనివారం, ఆదివారం శలవులు కాబట్టి అడిగేవాడు లేడని ఇష్టం వచ్చినట్లు ఎక్కడ పడితే అక్కడ చెట్లు నరికివేస్తున్నారు. వీళ్ళకు వాల్టా ఆక్ట్ ప్రకారం ఏమైనా అనుమతులు ఉన్నాయా? అంటే ఎటువంటి అనుమతులు లేవు. చౌడేపల్లి-శెట్టిపేట ప్రధాన రహదారిలోనే యథేచ్ఛగా వాహనాలను నడిరోడ్డుపై నిలిపి లారీల్లో వేస్తున్నారు. లారీ లోడ్ చేసుకొని అక్రమంగా తరలిస్తున్నారు. కానీ రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. ఇక మామూలు సమయాల్లోచెట్లు నరికితే రెవెన్యూ అధికారులు అడ్డుకుంటారని, రెండవ శనివారం, ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలు కాబట్టి అప్పుడే చెట్లు నరకడం చేస్తున్నారు. విలువైన వృక్షసంపద అక్రమంగా తరలిపోతుంది. సంబందిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మాతమ్మకు టీడీపీ నేత దొడ్ల కరుణాకర్ రెడ్డి సారె

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట పంచాయతీ ఉప్పరపల్లి గ్రామంలో మాతమ్మ తల్లికి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి ఆదివారం



వేడుకగా సారెను అమ్మవారికి సమర్పించారు. ఉప్పరపల్లి గ్రామస్తులు అత్యంత వేడుకగా మాతమ్మ తిరునాళ్లు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, గాజులుతో కూడిన సంప్రదాయ సారెను ఇంటి వద్ద నుంచి నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా మాతమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి సారెను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అంటు వ్యాధులు శోకకుండా ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ఐశ్వర్యం ప్రసాదించాలని అంకమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్ర, రామానాయుడు, రాజా రాయల్, రేవంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు చెంచు శేఖర్, సురేష్, ఉమాపతి, నవీన్, అయ్యప్ప, బాలాజీ, శీను పాల్గొన్నారు.

# తిరుమలలో నెలకొరిగిన భారీ వృక్షం

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా బాట గంగమ్మ ఆలయం వద్ద నెలకొరిగిన వృక్షం. బాట గంగమ్మ ఆలయం వద్ద పాక్షింగా దెబ్బతిన్న పలు వాహనాలు. రోడ్డుకు అడ్డంగా ఉన్న వృక్షాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్న టీటీడీ ఫారెస్ట్ సిబ్బంది.



# రేషన్ కార్డులు మంజూరుకు చొరవ తీసుకోండి

**- మంత్రి నాదెండ్ల మనోహర్‌కు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి విజ్ఞప్తి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు మంజూరుకు చొరవ తీసుకోవాలని పౌరసరఫ్రాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌కు జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మంత్రిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాలు అందజేసి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన బడుగు బలహీన వర్గాల ప్రజలు నూతన రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని మంత్రికి తెలియజేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వంలో ప్రజలు రేషన్ కార్డులు కావాలని అడుగుతున్నారన్నారు. అర్హులైన వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు రేషన్ కార్డుతో పెన్షన్లు మంజూరు కొరకు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. వారి ఆశలను నెరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని చెప్పారు. వెంటనే రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి త్వరలోనే మంజూరుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఓట్ల కోసమే సూపర్ సిక్స్ పథకాలు

**- చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానంద రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఓటు బ్యాంకు పెంచుకోవడం కోసమే సూపర్ సిక్స్ పథకాలు అంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టారని చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానంద రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కొంగారెడ్డిపల్లి నందు గల విజయానంద రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో విజయానంద రెడ్డి ఇతర వైకాపా నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ఆకర్షించడానికి, ఓటు బ్యాంకు పెంచుకోవడం కోసం సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలను మభ్యపెట్టారని, సూపర్ సిక్స్ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ఒక్కటి మాత్రమే సజావుగా ఇప్పటివరకు ఇచ్చారని, కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ఉచిత ఇసుక పాలసీ జీవో నెంబర్ 43 ద్వారా కేవలం నామ మాత్రపు చార్జీలను చెల్లించి లబ్ధిదారులు ఇసుక పొందవచ్చని చెప్పి, ఒక్కో ప్రదేశంలో ఒక్కో విధంగా నగదు వసూలు చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం గతంలో అందజేసిన అమ్మ ఒడి పథకం ద్వారా అనేకమంది విద్యార్థుల తల్లులు లబ్ధి పొందారన్నారు. కాగా కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 29 ద్వారా తల్లికి వందనం పథకంతో ప్రతి తల్లికి 15వేల రూపాయలను అందజేస్తామని ప్రచురించారు. కానీ తల్లికి వందనం పథకం ద్వారా



ప్రతి కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు ఉన్నా కూడా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తామని ఎన్నికల ముందు టిడిపి అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు హామీ ఇచ్చారన్నారు. కానీ తల్లికి వందనం పథకం జీవోలో స్పష్టత లేక 15 వేల రూపాయలు అని మాత్రం జీవోను విడుదల చేశారన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తామని, ఎన్నికల ముందు అన్నారు. మరి తల్లికి వందనం పథకంపై ప్రశ్నించాలని మీడియం ముఖంగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ప్రజలకు నెల రోజుల లోపల అందజేయాలని ప్రతిపక్ష వైకాపా పార్టీ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, వైకాపా నాయకులు పురుషోత్తం రెడ్డి, జ్ఞాన జగదీష్, రామ్ గణేష్, మధుసూదన్ రెడ్డి, గాయత్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.





# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో టీమ్ ఇండియా అండర్ 19 క్రికెట్ వైస్ కెప్టన్ షేక్ రషీద్., నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, ఎంపీ లక్ష్మీ నారాయణ, కడప ఎమ్మెల్యే మాధవి, ఎమ్మెల్సీ భూమారెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

**శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి:** శ్రీవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ దంపతులు ఆదివారం ఉదయం తిరుమల వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు, డైరీ, క్యాలెండర్‌ను జేఈవో వీరబ్రహ్మం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,జేఈఓ గౌతమి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఆదితి సింగ్, డెప్యూటీ ఈవోలు లోకనాథం, హరీంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.





# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

**గంగవరం మేజర్‌న్యూస్ :** నియోజక వర్గంలోనీ పెద్దపంజాని మండలం శంకరరాయలపేట ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన బి.జయరామప్ప ను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఘంటా మోహన్,జిల్లా అధ్యక్షులు దేవానంద్ రెడ్డి, గంగవరం, పెద్దపంజాని మండల విద్యాశాఖ అధికారులు కె.వేణుగోపాల్ రెడ్డి, తులసి రామ్,గోపాల్ రెడ్డి, ఎస్‌టియు పెద్ద పంజాని మండల అధ్యక్షులు బాబు రెడ్డి, పిఆర్ఎఇ దినకర్, రిటైర్డ్ ఎస్‌సి, ఎస్టి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుష్పరాజ్‌లు పాల్గొని ప్రసంగించారు.సామాజిక చైతన్యం సోషల్ బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారివద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలోఉండడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ జయరామప్ప మాస్టారు అని కొనియాడారు.21 సంవత్సరాల సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు ఉపయోగించిన ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని వారి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించారని సభ లో వక్తలు కొనియాడారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ గా ఉంటూ నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ అందరి మన్నలను పొందడం జరిగిందన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో గడపాలని ఆకాక్షించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల వివిధ పాఠశాల ఉపాధ్యాయులు బాలకృష్ణ, పసల సుబ్రమణ్యం,పలమనేరు పిపిఎస్ సభ్యులు,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులు, బంధువులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## చీకలదిన్నిపల్లిలో వైభవంగా గంగజాతర



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని చీకలదిన్నిపల్లిలో శనివారం రాత్రి గంగజాతర వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఆలయాన్ని ఏర్పాటు చేసి శుక్రవారం ఉదయం ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం రాత్రి తిరుపతి గంగమ్మ అమ్మవారి శిరస్సును బాణాసంచా వేడుకలు, డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగింపు గా తీసుకువచ్చి ఆదివారం ఉదయం ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి మహిళలు పిండి దీవెనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న భక్తులు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకున్నారు. ముడుపులతో క్యూలైన్లను మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు. ఆదివారం సెలవు రోజు కావడంతో స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం తాగునీరు, తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ రాము రాజన్న ప్రసాద్ చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం,వీరకుమార్, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## వీసీలను త్వరగా నియమించండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యా లయాల్లో ఖాళీగా ఉన్న ఉప కులపతులను త్వరగా నియమించాలని ఏపీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో దాదాపు నెల రోజుల నుండి ఉప కులపతులు లేక పరిపాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రధానంగా పరిశోధక విద్యార్థులకు యు ఆర్ సి, పీహెచ్డీ వైవాలు జరగకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దయవుంచి విద్యాశాఖ మంత్రి త్వరలో సమర్థులైన ఉపకులపతులను నియమించి పరిపాలన గాడిలో పెట్టాలని కోరారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణవనం గ్రామానికి రవి వారి కుమార్తె స్నేహ జన్మదిన సందర్భంగా వారి కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మందికి తీవ్రగాయాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దర్శనార్థం వెళ్తూ కరణం వారిపల్లి వద్ద ఉదయం మినీ టెంపో బోల్తాపడి ఎనిమిది మంది గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం, కేజీఎఫ్ తాలూకా పునగపల్లి, కొడిగి పల్లి, హన్కూరు, గ్రామ్కాలకు చెందిన బంధువులు,వి కోటకు చెందిన బంధువులు మిని టెంపోలో చౌడేపల్లి మండలం, దిగువపల్లిలో వెలసిన బోయకొండ గంగమ్మ దర్శనార్థం వస్తూ కరణం వారి పల్లి వద్ద వారు వస్తున్న మిని టెంపో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహకారంతో 108 ద్వారా పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మేరుగైన చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల వివరాలు వెంకట్రామప్ప(60), సుగుణమ్మ(35), సుబ్బరత్న(55), కృష్ణమ్మ(45), సుమ(29), నారాయణమ్మ(40), సుశీలమ్మ(45)గా గుర్తించారు.





# ఘనంగా ఆర్ఎస్ఎస్ గురుపూజోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. కాషాయ జెండా స్థాపానికి పూజలు జరిపారు. అఖండ భారతావని లక్ష్యంగా హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న నిర్విరామ కృషి గత 11 ఏళ్లగా సహకారం అవుతుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అన్నారు. శ్రీకాళహస్తి సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం, ధ్వజస్తంభం పూజా కార్యక్రమం చేపట్టారు. ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కాషాయ ధ్వజస్తంభానికి సంప్రదాయ పద్ధతిలో పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ నేతల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ అఖండ భారతావని లక్ష్యంగా హిందూ ధర్మాన్ని పరిరక్షణ లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి అమోఘమైనదన్నారు. మహమ్మదీయుల పాలన, బ్రిటీష్ కాలంలో హిందువులు ఎదుర్కొన్న కష్టనష్టాలను ఎదిరించి హిందూ ధర్మాన్ని కాపాడుకునే విధంగా ఆర్ఎస్ఎస్ చేసిన కృషి ఫలితంగా లేదా 11 ఏళ్లగా అఖండ భారతావని హిందూ ధర్మ పరిరక్షణ కళాశాకారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మూడు జిల్లాల ప్రచార మల్లికార్జునయ్య, అంజూరు బాలసుబ్రమణ్యం, సురేష్, బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, సుకుమార్, రంగయ్య అమర్నాథ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగిపోవడంతో రోగులకు ఇబ్బంది కరంగా ఉందని పలువురు తెలియజేశారు. పిచ్చి మొక్కల కారణంగా పాములకు నిలయంగా తయారైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు ప్రతిరోజూ 100 నుండి 200 వరకు రోగులు వస్తుంటారు. రాత్రులందు అత్యవసర చికిత్సలకు ఆరోగ్య కేంద్రానికి రావడం పరిపాటి. ఆరోగ్య కేంద్రం ఆవరణలో చెట్లు పెరిగిపోవడంతో రోగులు భయభ్రాంతులకు గురవుతున్నట్లు పలువురు వాపోతున్నారు. పిచ్చి మొక్కలను తొలగించి ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుభ్రతను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తెలియజేస్తున్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పెరిగిపోయిన మొక్కలు

# ఎంజీఎం హాస్పిటల్‌లో తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం

**- ఎంజీఎం హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంజీఎం హాస్పిటల్స్‌లో ఆది వారం శ్రీకాళహస్తి చుట్టు పక్క ప్రాంతాల ఆర్ఎంపి డాక్టర్ల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎంపీ డాక్టర్లుల తో పాటు ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి వైద్య సేవలు అందిస్తున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్స్‌లో కూడా 24 గంటలు డాక్టర్‌లు అందుబాటులో ఉంటారని, అతి తక్కువ ఖర్చుతో పూర్తి కార్పొరేట్ వైద్యం శ్రీకాళహస్తి, పరిసర ప్రాంత ప్రజలకు అందించాలనే సదుద్దేశ్యంతో హాస్పిటల్స్ స్థాపించామని తెలిపారు. ప్రతీ సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకుంటూ అందరం సహృద్భావంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.పి డాక్టర్లు బృందం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఒకేచోట కలిసి వైద్య సేవల గురించి చర్చించుకునే ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్‌కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది ఆర్.ఎం.పి డాక్టర్‌లు ఎంజీఎం హాస్పిటల్స్ డాక్టర్‌లు పాల్గొన్నారు.

# ఇసుక కొరతతో భవన నిర్మాణ రంగం కుదేలు

**-సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి**

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఇసుక కొరతతో భవన నిర్మాణ రంగం కుదేలైందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి అన్నారు. ఆదివారం గూడూరులోని లయోలా జూనియర్ కళాశాలలో సీపీఐ సమితి సమావేశం ఆ పార్టీ పట్టణాధ్యక్షులు షేక్ కాలేషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన టీడీపీ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక ట్రాక్టర్ 3 వేల నుండి నాలుగువేల రూపాయల వరకూ వసూలు చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇసుక ఉచితంగా అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారన్నారు. 32 రోజులు గడిచినా ఇసుక ఉచితంగా అందించిన దాఖలాలు లేవన్నారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ రంగంతోపాటు 36 అనుబంధ రంగాల కార్మికులు పనుల్లేక పస్తులుండాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పేదలకు ఉచిత ఇసుక అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిఛౌంగ్ తుపానులో సూళ్లూరుపేట నుండి గూడూరు వరకూ నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి రూ మూడువేల పంపిణీతో సమస్య పరిష్కారానికి నోచుకోదన్నారు. గూడూరుకు దగ్గరలో ఉన్న శ్రీసిటీలో అనేక కంపెనీలున్నా స్థానికులకు అవకాశం కల్పించలేదన్నారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చొరవచూపి పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22, 23 తేదీలలో నిర్వహించనున్న



సీపీఐ జిల్లా సమితి సమావేశానికి పార్టీ సభ్యులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సీపీఎం, కాంగ్రెస్ పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో అభ్యుదయ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్, రైతు సంఘం జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్, సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, కే. నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, బీకేఎంయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసమూర్తి, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా, యస్థాని భాయ్, యాకోబు, పెంచలయ్య, ఆటో యూనియన్ నాయకులు భాస్కర్, కృష్ణ, శేషయ్య పురపాలక సంఘం నాయకులు యాకోబు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు రాజా, చిన్న, రత్నయ్య, మెడికల్ వర్కర్స్ నాయకులు అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరిమరియమ్మకు మొక్కులు చెల్లింపు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగు దేశం పార్టీ నాయకులు కరీమారియమ్మకు సంప్రదాయ పద్ధతిలో మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితరెడ్డి దేశం నాయకులతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని బొజ్జల రిషిత రెడ్డి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపొందితే శక్తి స్వరూపిణి మరి మారియమ్మకు మొక్కులు చెల్లిస్తామని శ్రీకాళహస్తి టిడిపి నాయకులు మొక్కులు పెట్టారు. ఈ మేరకు ఆదివారం శ్రీకాళహస్తి టిడిపి నాయకులు అమ్మవారికి సంప్రదాయ పద్ధతిలో వేప మండలు ధరించి సారే తీసుకుని అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి విచ్చేసి టిడిపి నాయకులతో కలిసి సంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. మహిళలకు ముత్తైయిదు వాయానాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు రిషితరెడ్డి దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. ప్రధానంగా ఆకుతాయిలు గంజాయి మద్యం సేవించే వారి ఆగడాలు అధికంగా ఉందని ఫిర్యాదు చేశారు. దోబీ ఘాట్లో సమస్యలు ఉన్నాయని, వీది లైట్లు డ్రైనేజీ సమస్య ఉందని తెలిపారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని రిషితరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అస్మత్ ,కాసరం రమేష్, రేణుకమ్మ, ఖాదర్ భాషా,పోలూరు శ్రీనివాసులు, షాకీర్ అలీ, కంటా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వజ్ర వారాహీ దేవి అలంకరణలో అమ్మవారు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసి ఉన్న శ్రీశక్తి పీఠంలో వారాహీ దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి శ్రీశక్తి పీఠ వ్యవస్థాపకులు జగద్గురువులు సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామివారి దివ్య ఆశీస్సులతో, శ్రీవారి ప్రత్యక్ష సమక్షంలో శ్రీ శక్తి పీఠాధీశ్వరి, మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామిని వారి ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ సుగంధ భరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని శ్రీ వజ్ర వారాహీ దేవిగా అలంకరించారు. స్వామిని అమ్మవారికి దర్బారు సేవ నిర్వహించారు. మహిళలు సుహాసిని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. నవరాత్రులలో భాగంగా కళాకారులచే సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు శ్రీ శక్తి పీఠంలో ఘనంగా నిర్వహించారు. నిరంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేలదిమంది భక్తులు పాల్గొన్నారు.

## ధర్మరాజుల ఆలయంలో లక్క గృహ దహనం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో తిరునాళ్ల సందర్భంగా ఆదివారం ఉదయం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పుష్కరి నుంచి తీర్థం తీసుకొని అభిషేకం నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రెడ్డమ్మ భాగవతాధారిని వారిచే లక్క గృహ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయ దాతలు రజక కులస్తులు. రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాటక కళామండలి కిరణ్ కుమార్ బృందం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరికుమార్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకురాలికి నివాళులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కే విబి పేట పంచాయతీ చెందిన జనసేన పార్టీ నాయకురాలు మునిలక్ష్మమ్మ, అనారోగ్యంతో మృతి చెందడంతో మృతదేహానికి జనసేన పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ పొన్న, పూలమాలేచి నివాళులర్పించారు. మీరు వెంట సామజిక శాస్త్రవేత్త, సీనియర్ నాయకులు పలని రెడ్డి, టీడీపీ సినియర్ నాయకులు గోవింద స్వామి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి అన్నామలై, జనసైనికులు పాల్గొన్నారు.

## మలయాళస్వామి పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరుకండి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమములో. జూలై 17వతేదీ బుధవారం తొలి ఏకాదశి రోజున మలయాళ స్వామి 1919 సంవత్సరంలో రచించిన పుస్తకాన్ని తిరిగి ముద్రించి నేటి కాలంలో సమరసత గురించి స్వామి చెప్పిన విషయాలను నేటి తరానికి అందించే కార్యక్రమం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ ఏర్పేడు వ్యాసాశ్రమంలో జరుగును. ఈ కార్యక్రమంలో సామాజిక సమరస్తా వేదిక రాష్ట్ర నాయకులు, పూజ స్వామీజీ 10 గ్రామాల నుండి సమరసత వేదిక సభ్యులు పాల్గొంటారు. సామాజిక సమరస్త వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజూర్ బాలసుబ్రమణ్యం, వేదిక శ్రీకాళహస్తి అధ్యక్షులు వీరాస్వామి, కార్యదర్శి ఈశ్వరయ్య, శంకరయ్య, సప్పిడి సుబ్బరామిరెడ్డి, చిలక రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులపై అత్యాచారాలను అరికట్టాలి

- వాసంతి కుటుంబానికి న్యాయం చేయాలి
- మిస్సింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ, ఐద్వా డిమాండ్




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** చిన్నారులపై జరిగే అత్యాచారా లను అరికట్టాలని, వాసంతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి న్యాయం చేయాలని, అమ్మాయిలు మిస్సింగ్ కేసులను త్వరగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరే కంగా భారత విద్యార్థి ఫెడరేషన్, ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎంఆర్ పల్లి కూడలి వద్ద చిన్నారి వాసంతి మృతికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించి, నిరసన వ్యక్తం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండు వారాల నుంచి వరుసగా చిన్నారులపై అత్యాచారాలు పెరగడం ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. నంద్యాల జిల్లాలో చిన్నారి వాసంతి కేసు నేటికీ మృతి దేహం లభ్యం కాకపోవడం బాధాకరమని, మిస్సింగ్ కేసు చేదించడంలో అధికారులు నిర్లక్ష్యం ఎంతుందో తెలుస్తుందని విమర్శించారు. ఏర్పేడులో చిన్నారిపై జరిగిన సంఘటన దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయిలోను మహిళలకు గౌరవాన్ని విలువలను ఇచ్చే విధంగా పాఠ్యాంశాల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ స్థాయిలోనే ఇలాంటి విధానం వల్ల కొద్దీ వరకు అత్యాచారాలు అరికట్టవచ్చు అని తెలిపారు. మహిళలుపై దాడులు, అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి కానీ శిక్షలు మాత్రం నమామాత్రంగా నమోదు అవుతున్నాయిని మండిపడ్డారు. ఈ విధంగా వ్యవహరిస్తే అత్యాచారాలు అరికడతారని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వాలు ప్రతిష్టంగా చిన్నారులు మహిళలుపై అత్యాచారాలు అరికట్టే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు జయంతి, ఎస్ఎఫ్ఐ ఆఫీస్ బేరర్స్ వినోద్, తేజ నాయకులు భార్గవ్, నరేంద్ర, శ్రీనివాస్, గణేష్, హర్షద్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం కాపాడాలి : యూటీఎఫ్

**ఎస్ఆర్‌పురం మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో ఈ సంవత్సరం విద్యార్థుల నూతన ప్రవేశాలు చాలా స్వల్పంగా ఉన్నాయని, పాఠశాలలో రక్షించడం కోసం ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ఆర్ పురంలో యూటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడ తూ వందలాది పాఠశాలలో ఒక విద్యార్థి మాత్రమే పాఠశాలలో ఉన్నారని, కొన్ని పాఠశాలలో ఒకటవ తరగతిలో ఒక్క విద్యార్థి కూడా ఈ సంవత్సరం నూతన ఎన్రోల్మెంట్ లేకుండా పోయిందని, చివరికి ఉన్నత పాఠశాలలో సైతం పిల్లలు టీసీలు తీసుకుని ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి చేరుతున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా తల్లికి వందనం కార్యక్రమాన్ని ఆశగా చూపి పిల్లల్ని ఎన్రోల్మెంట్ చేసుకునే ప్రక్రియను చేపడుతున్నాయని, ఆ పాఠశాలల మీద ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోయిందని విమర్శించారు. ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏ సిలబస్ నైతే బోధిస్తున్నారో అదే సిలబస్ ని ప్రైవేటు పాఠశాలల్లో కూడా బోధించేటట్లుగా చర్యలు తీసుకోకపోవడం కూడా ఈ రోజు ప్రాథమిక పాఠశాల వ్యవస్థ విచ్ఛిన్నం అవ్వటానికి కారణంగా ఉందని తెలియజేశారు .ఇప్పటికైనా ప్రాథమిక పాఠశాల లో మాతృభాషలో బోధన ,ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియాలను ప్రవేశపెట్టడం, విద్యారంగం మీద ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యాచరణ తీసుకోకపోతే, భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాల వ్యవస్థ మొత్తం విచ్ఛిన్నం అవుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ బడికి పిల్లల్ని ఆకర్షించే పని కూడా చేయాలని యుటిఎఫ్ గా పిలుపునిచ్చారు ఒకటి నుంచి ఐదు వరకు తరగతులన్నీ ప్రాథమిక పాఠశాలలుగా మార్చాలని, దీనిలో మాతృభాషలోనే విద్య జరపాలని ,ప్రత్యేకించి ఇంగ్లీషు ఉపాధ్యాయుడిని సబ్జెక్టు కోసం నియమించాలని, 6 నుంచి 10 వరకు తరగతుల్లో సమాంతర మీడియాను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం. సోమశేఖర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణి గండన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీనావతి రఘుపతి రెడ్డి వివిధ మండలాల అధక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎస్టీయూ నాయకుడికి సత్కారం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని శంకరరాయలపేట ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకుడు జయరామప్పకు సత్కారం జరిగింది. పలమనేరు పట్టణం ఏవిసి కన్వెన్షన్ హాల్ నందు ఆదివారం రాష్ట్ర నాయకులు గంటా మోహన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర నాయకులు గంటా మోహన్ మాట్లాడుతూ రెండు దశాబ్దాల కాలం ఉపాధ్యాయులుగా ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు జయరామప్ప బంగారు బాటలు వేసి మే నెల 31 పదవీ విరమణ పొందారన్నారు. శంకర రాయలపేట ఉపాధ్యాయులు జయరామప్ప ఎస్టియు ఉపాధ్యాయ సంఘంలో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక పదవులు అలంకరించి ఉపాధ్యాయులకు సేవ చేసి మండలంలో ఎస్టీయూను జిల్లాలో అదృష్ట స్థానంలో నిలుపుటకు ఎంతో కృషి చేశారన్నారు. రాజకీయ నేపథ్యం నుండి ఉపాధ్యాయ వృత్తి ద్వారా ఏ పాఠశాలలో పనిచేసినా పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసి విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొంది అందరి మన్ననలను జనమప్ప పొందాలని ప్రశంసించారు. ఎస్టీయూ సంఘ నాయకునిగా అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారని విశ్రాంత ఉపాధ్యాయుడు జయరామప్ప కొనియాడారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, పెద్దపంజాని మండల అధ్యక్షులు బాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, డివిజనల్ కన్వీనర్ నారయణస్వామి, మండల విద్యాశాఖ అధికారులు గోపాల్‌రెడ్డి, తులసీరామ్, వేణుగోపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున ఎస్టీయు నాయకులు మారెళ్ళభాస్కర్, అంజాద్ అలీ ఖాన్, లక్ష్మీపతి, శ్రీనివాసులు, బాలాజీ, హరీష్ ఉష, నీరజ, హేమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రామప్ప బంధుమిత్రులు, శిష్యులు, ప్రజా ప్రతినిధులు, బహుజన సంఘ నాయకులు, గ్రామస్తులు హాజరయ్యారు.



# విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

**ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన మాజీ మిలిటరీ, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు**

**ఎమ్మెల్యే పులివర్తి నానిని ఘనంగా సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరి మండలంలోని మాజీ మిలిటరీ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం సభ్యులు ఒక్కటై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని సన్మానించేందుకు ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు చంద్రగిరి ఎమ్మెల్యే చంద్రగిరి టౌన్‌లోని స్టేట్ బ్యాంక్ (మెయిన్ బ్రాంచ్) ముందర వున్న విశ్రాంతి ఉద్యోగులు ఎర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ సభకు చేరుకున్నారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానిని మంగళ వాయిద్యాలతో పండితుల మంత్రోచ్చారణతో పూర్ణ కుంభంతో విశ్రాంతి ఉద్యోగులు ఆహ్వానం పలికారు. వినాయకస్వామి గుడి వద్ద పూజలు నిర్వహించి ఆత్మీయ సమావేశ సభ ప్రారంభించారు. పలువురు విశ్రాంతి ఉద్యోగులు ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుభవం కలిగిన పెద్దలు నన్ను సన్మానించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. విశ్రాంతి ఉద్యోగులు అడిగిన సమస్యలపై స్పందించి అస్తవ్యస్తంగా ఉన్న రహదారులను గెలిచిన వారం నుండి పది రోజులలోపే ప్రారంభించి పూర్తి చేయడం కూడా జరుగుతున్నదని తెలిపారు. మా కార్యకర్తలు భాస్కర్, భానులు మృతి చెందినప్పుడు స్మశాన వాటిక పరిస్థితి చూసి ఆరోజే గోవింద దామము ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నానని అందులో భాగంగానే గెలిచిన పది రోజులలోపే గోవిందధామంకు స్థలం పరిశీలించడం, ప్రస్తుతం జెసిబిలతో క్లీన్ చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. చంద్రగిరి విస్తరణ చెందినప్పటికీ 30 సంవత్సరాలగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరం. చంద్రగిరి నూరు జంక్షన్ నుంచి శ్రీనివాస మంగాపురం వరకు 80 నుండి 100 అడుగుల రోడ్డు విస్తరింప చేయాలని, గోవిందుని భక్తులకు విశ్రాంతి షెడ్డులు ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులతో చర్చించినట్లు తెలిపారు. చంద్రగిరిలో అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మాజీ మిలిటరీ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం సభ్యులు అడిగిన సమస్యలను దగ్గరుండి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. విశ్రాంతి ఉద్యోగులు ఒక్కొక్కరుగా ఎమ్మెల్యే పులివర్తి నానిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విశ్రాంతి ఉద్యోగులు, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతరులు పాల్గొన్నారు.



# మంత్రుల దృష్టికి నియోజకవర్గ సమస్యలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గంలు అపరిష్కృతంగా ఉన్న ఇరిగేషన్ సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని పాశిం సునీల్ కుమార్ కోరారు. ఆదివారం నెల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రిని మర్యాద పూర్వకంగా కలసి సమస్యలను వివరించి వివరాలు అందించారు. మంత్రి రామానాయుడు గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఎంఎల్ఏ పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించి నిధులు విడుదల చేయాలని, అలాగే గూడూరు పట్టణం లో తాగునీరు కొరత ఉందని, ఆ సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రి డాక్టర్ రామానాయుడిని కోరారు. అదే విధంగా కండలేరు, సోమశిల జలాశయాల నుంచి సూళ్లూరుపేట గూడూరు నియోజకవర్గాలకు రావల్సిన తాగు, సాగు నీటిని అంతరాయం లేకుండా అందించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ప్రభుత్వపెద్దలతో మాట్లాడి గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తానని తెలిపినట్లు సమాచారం. ఇదే సమయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలసిన ఎంఎల్ఏ పాశిం నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ సమస్యలు అభివృద్ధి పనులకు నిధులు కేటా యించాలని కోరారు. గూడూరు ఎమ్మెల్యేతో పాటు గూడూరు రెండవ పట్టణం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ముమ్మడి వెంకటేశ్వర్లు యాదవ్ కూడా మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు.





# గణనాథుని సేవలో రాష్ట్ర డీజీపీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ది వినాయక స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రపోలీసు డీజీపీ ద్వారక తిరుమలరావు సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్ధం విచ్చేసిన వారికి అలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓలు హరిమాధవరెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డిలు అర్చకులు, వేదపండితులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. తరు వాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు అశ్వరచనం చేసిన తరువాత, ఆలయ ఎఈఓలు చేతులు మీదగా స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, చిత్రపటాలు, పట్టు వస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం రేంజ్ డీఐజీ మురి ఐపీఎస్, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, జిల్లాలోని ఏఎస్పిలు, డిఎస్పీలు, చిత్తూరు వెస్ట్ సిఐ రవి శంకర్ కాణి పాకం ఎస్ఐ రామ్మోహన్ ఆలయ సూపరింటెండెంట్లు వాసు, కోదండ పాణిలు పాల్గొన్నారు.





# హెూం మంత్రిని కలిసిన చిత్తూరు ఎమ్మెల్యే



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్‌మోహన్ ఆదివారం విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మినిస్టర్ వంగలపూడి అనితను వారి స్వగృహంలో కలవడం జరిగింది. ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ పరిస్థితులను గూర్చి, రాష్ట్ర శాంతిభద్రతలను గూర్చి కూలంకషంగా చర్చించడం జరిగిందన్నారు.

# సీమ అభివృద్ధికి సహకరించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి కోరారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన ఆయనను ఆదివారం భాను ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధి కొరకు ప్రత్యేక రాయితులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

రాయితీలు ఇస్తే పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారని, తద్వారా యువతకు సీమ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదల వల్ల రాయలసీమ యువతి తీవ్రంగా నష్టపోయారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో సీమ ప్రజలకు మేలు జరిగేందుకు సహకరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పిన వాటిపై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.



## శ్రీవారి సుప్రభాత సేవలో ఏపీ డీజీపీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ డీజీపీ ద్వారక తిరుమలరావు దర్శించుకున్నారు. వేకువజాము శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయం లోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232